## రేపు జాబ్ మేళా

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల, నోడల్ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 13న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్, జెకెసి కో-ఆర్డినేటర్ రాము ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో హెటిరో లాబ్స్ లిమిటెడ్, స్పీకింగ్ ట్రీ, నవబల్(ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఐటిఐ ఫిట్టర్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, మాస్టర్ డిగ్రీ, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువు తున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు బయోడేటా, ఆధార్, పాన్ కార్డుతోపాటు సర్టిఫికెట్లను జిరాక్స్ కాపీలతో హాజరు కావాల న్నారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని జెకెసి మెంటర్లు డాక్టర్ ఎన్.సారధి, సి.వి. రవీంద్రా రెడ్డిని సంప్రదించాలని తెలిపారు.

# నకిలీ విత్తన కలకలం

- ఆందోళనలో బి.మఠం, చాపాడు, వేంపల్లి రైతులు
- 200పైగా ఎకరాల్లో వరి రైతులకు నష్టం?
- ట్రేసబులిటీలో అంతులేని నిర్లక్ష్యం

**జిల్లాలో నకిలీ విత్తన కలకలం రేపుతోంది. 2025 రబీ సీజన్‌లో మైదుకూరు, వేంపల్లి, ఖాజీపేట, తదితర మండలాల్లో 200పైగా ఎకరాల్లో నకిలీ విత్తనాలను సాగు చేసిన వ్యవహారంపై రైతాంగం ఆందోళనకు గురవుతోంది. జిల్లా వ్యవసాయ శాఖ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయకపోవడం, విత్తనాలను ట్రేసబులిటీ చేయడంలో నెలకొన్న తాత్సారం రైతుల పాలిటశాపంగా మారింది. ఫలితంగా జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట సాగు చేసిన రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది.**

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

జిల్లాలోని వరి పంట సాగుదారుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా ఖాజీపేట మండల కేంద్రంగా సాగిన నకిలీ విత్తన పంపిణీ ప్రకంపనలు రేపుతోంది. జిల్లా వ్యాప్తంగా 200 పైగా ఎకరాల్లో నకిలీ విత్తన సాగు ఫలితంగా పంట గిడసబారడం, 21 రోజులకే వెన్ను రావడం, దిగుబడులు గణనీయంగా తగ్గడం రైతుల వెన్నులో గుబులు పుట్టిస్తోంది. 2025 రబీ సీజన్‌లో జిల్లా వ్యవసాయ శాఖ 27,856 ఎకరాల్లో వరిని సాగు చేయాల్సి ఉంది. 18,384 సాధారణ విస్తీర్ణంలో సాగు చేయాల్సి ఉంది. గతేడాది 4,124 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 7,390 ఎకరాల్లో విత్తనం పడింది. జిల్లాలో ఒక వైపు వరి పంట సాగు కొనసాగుతుండగా మరో వైపు జిల్లాలోని బ్రహ్మం గారిమఠం, ఖాజీపేట, వేంపల్లి తదితర మండలాల్లో నకిలీ విత్తన సాగు పర్య వసానం వెలుగులోకి రావడం రైతులను గందరగోళంలో పడేసింది. రూ.లక్షలాది వ్యయంతో సాగు చేసిన పంటకు ఖర్చులు సైతం దక్కుతాయా, దక్కవా అనే సందిగ్ధం నెలకొంది.

మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలం కేంద్రంగా ఓ ట్రేడర్ పంపిణీ చేసిన ఆర్ఎన్ఆర్ 15048, జెజిఎల్ రకాల విత్తన పంపిణీ వ్యవ హారమే కారణమనే వాదన రైతు సంఘాల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తోంది. జిల్లాలోని బ్రహ్మంగారిమఠం మండలం టి.చౌదరివారిపల్లిలో సుమారు 200 ఎకరాలు, చాపాడు మండలం సోమాపురంలో ఆరు నుంచి పది ఎకరాలు, వేంపల్లి మండలం తువ్వపల్లిలో కొన్నిఎకరాల్లో సాగు చేసిన వరి పంట నకిలీ విత్తనాల బారిన పడింది. పంట గిడస బారడం, 21 రోజులకు వెన్ను దశకు రావడం, దిగుబడులు గణనీయంగా తగ్గడం కనిపించింది. ఎకరాకు నాలుగు, నుంచి ఐదు పుట్లు దిగుబడులు లభించాల్సి ఉండగా నకిలీ విత్తన బారిన పడిన పొలాల నుంచి దిగుబడులు గణనీయంగా తగ్గాయనే విమర్శ వినిపిస్తోంది. రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించే వరకు వ్యవసాయశాఖ గుట్టుచప్పుడు గాకుండా వ్యవహరించడం గమనార్హం.

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు (ఫైల్‌ఫొటో)

జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో జిల్లా వ్యవసాయ శాఖ విత్తన ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ చేయాల్సి ఉంది. ఖాజీపేట మండల కేంద్రంగా వెలుగులోకి వచ్చినా వ్యవసాయ శాఖ యంత్రాంగం ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ చేయకుండా అనుమతి ఇచ్చిన పాపమే రైతాంగాన్ని వెంటాడుతోంది. గతంలో పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లి, వేముల మండల ప్రాంతాల్లో నకిలీ ఎరువులు, తాజాగా ఖాజీపేట మండల కేంద్రంగా నకిలీ విత్తన పంపిణీ వ్యవహారంపై జిల్లా వ్యవసాయ శాఖ నివురుగప్పిన నిప్పులా వ్యవహరిస్తోందనే విమర్శలు వినిపి స్తున్నాయి. జిల్లా పరిషత్ సమావేశంలో నకిలీ విత్తన వ్యవహారంపై సభ్యులు నిలదీసిన సమయంలో జిల్లా వ్యవసాయాధికారి స్పందించి నకిలీ విత్తన విక్రేత లపై కేసులు నమోదు చేసి, పరి హారాన్ని సైతం వసూలు చేస్తామని పేర్కొనడం గమనార్హం. ఆచరణలో ఏమేరకు వసూలు చేస్తుందో వేచిచూడాల్సి ఉంది.

# ఆప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్**
**జిజిహెచ్ ఎదుట నిరసన**

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఆప్కాస్ కార్మికులందరినీ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, రద్దు విషయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలని జిజిహెచ్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్కాస్ వ్యవస్థను తీసివేసి గతంలో మాదిరిగా థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇలా చేయడం వల్ల కార్మికులు మరింత పేదలుగా మారిపోతారని పేర్కొన్నారు. ఆప్కాస్ విధానం ఉండడంవల్ల కార్మికులకు నెలనెలా కచ్చితంగా వేతనాలు వస్తున్నాయని, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలవుతుందని చెప్పారు. అదే థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఇస్తే కార్మికులను భూమి మీద నుంచి నూతిలో పడేసినట్లవుతుందని తెలిపారు. ఇప్పుడు అవుట్ సోర్సింగ్ విధానంలో ఉన్న శానిటేషన్, సెక్యూరిటీ వారికి జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. చట్టం ప్రకారం పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా కట్టడం లేదని తెలిపారు. కార్మికులు తమకు వేతనాలు సక్రమంగా ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా కట్టాలని అని అడిగితే కాంట్రాక్టర్లు వారి మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న విషయం ప్రభుత్వానికి, కార్మికులకు తెలుసన్నారు. కడప జిజిహెచ్‌లో శానిటేషన్, సెక్యూరిటీ సబ్ కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న జె.బాల నారాయణరెడ్డి అనే కాంట్రాక్టర్ శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని చెప్పారు. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా కట్టడం లేదని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చిన సందర్భంగా అర్జీ ఇచ్చిన కారణంగా ముగ్గురి కార్మికులను తొలగించారని తెలిపారు. మిగతా కార్మికులను ఎలాగైనా తొలగించాలనే ఉద్దేశంతో ఆయన కావాలనే నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఆప్కాస్ రద్దు అయితే రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది కార్మికులను ఇబ్బంది పెట్టే ప్రక్రియ మొదలవుతుందని, కార్మికులు బతకలేని పరిస్థితుల్లో అప్పుల పాలు కావడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ రద్దు అనే అంశాన్ని పక్కనపెట్టి ఆప్కాసులు ఉండే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, రిమ్స్ ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ కోశాధికారి బి.బాలాజీ రావు, ఉపాధ్యక్షులు భాస్కర్, రామకృష్ణ, ఏసన్న, సుదర్శన్, కార్యదర్శులు కొండయ్య, చెన్నయ్య, సురేష్, ల్యాబ్ కమిటీ సభ్యులు జయరాం, కన్నయ్య, జయసుధ, మరియమ్మ, గాంధీ నాయక్, శ్రీనివాసులు, సుబ్బారావు, పవన్, కార్మికులు జయ కాంత్, ప్రసాద్, బి.నాగేంద్ర, డి.వి.రమణ, సుబ్బరాయుడు, నరసయ్య, ఆప్కాస్ కార్మికులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న కార్మికులు, ఉద్యోగులు

## ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు : యుటిఎఫ్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

మాట్లాడుతున్న మాదన విజయ్‌కుమార్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 8 నెలలవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్క రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని యుటి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొ న్నారు. మంగళవారం యుటిఎఫ్ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపా ధ్యాయులను పూర్తిగా విస్మరించడం తగదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రివర్స్ పిఆర్‌సిని పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం మెరుగైన వేతనాలను అమలు చేస్తుందని ఆశించి భంగపాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2023, జులై నుంచి నూతన పిఆర్‌సిని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కనీసం కమిషన్‌ను సైతం నియమించకపోవడంపట్ల ఉద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవు తున్నారన్నారు. 117 జీవోను బేషరతుగా రద్దు చేస్తామని ప్రకటించి, ఇప్పుడు మాట తప్పుతూ విలీన విద్య పేరుతో ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన విధానాల వల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం దాపురించిందన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభు త్వ విద్యారంగ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపినాథ్, బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సురక్షితమైన బ్రౌజింగ్‌పై అవగాహన : డిఆర్‌ఒ

**ప్రజాశక్తి - కడప :** అన్ని రంగాల్లో సురక్షితమైన ఇంటర్నెట్ బ్రౌజింగ్‌ను ప్రోత్సహించడానికి 'సేఫర్ ఇంటర్నెట్ డే'ను నిర్వహించనున్నామని డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎన్ఐసి. ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులకు ఒక్క రోజు వర్కు శిక్షణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన మన దైనందిన జీవితంలో ఇంటర్నెట్ వాడకం ఒక భాగం అయిపోయిందదన్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ ద్వారా చాలామంది ఎన్నో విధాలుగా ప్రలోభాలకు లోను కావడం, హ్యాకర్స్ ద్వారా మన వ్యక్తిగత సమాచారాన్ని కూడా ఇతరులకు చేరవేయడం, సొసైటీ పరంగా, ఆర్థికంగా ఎన్నో నష్టాలను చవిచూస్తున్నారన్నారు. ఏ ఒక్కరూ ఆన్ లైన్ మోసాలకు లోను కాకుండా, సైబర్ నేరాలకు గురి కాకుండా మనవైపు నుండి అన్ని రకాలుగా సైబర్ సెక్యూరిటీ భద్రతలను పాటించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా రోజువారీ జీవితంలో ఇంటర్నెట్ వాడకం, ఇంటర్నెట్ సేఫ్టీ, సైబర్ నేరాలు, బెదిరింపులు, సైబర్ స్వచ్ఛీకరణ పద్ధతులు, సైబర్-క్రైమ్స్ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ -1930 ద్వారా ఎలా నివేదించాలి, అనే అంశాలతో పాటు.. www.staysafeonline.in వెబ్ సైట్ ద్వారా సురక్షితంగా ఆన్‌లైన్ వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ కేలండర్‌ను విడుదల చేయాలి

**ప్రజాశక్తి - బద్వేలు**

రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సితోపాటు జాబ్ కేలండర్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. మంగళవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడంతో విసిగి చెందిన వారు ఉద్యోగాల కోసం, మార్పుకోసం గంప గుంతగా కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అధకారంలోకి వచ్చి ముఖ్యమంతి చంద్రబా బునాయుడు మెగా డిఎస్‌సిపై మొదటి సంతకం చేశారు. కానీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగలను మోసం చేస్తున్నారని వాపోయారు. వెంటనే సకాలంలో డిఎస్‌సి పోస్టులు భర్తీ చేయాలని , గత ప్రభుత్వంలో సచివాలయం వైద్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలోనే ఎపిపిఎస్‌సి ద్వారా 10 వేల పోస్టులు భర్తీ చేశారని చెప్పారు. 2021 జూన్ 18న జాబ్ కేలండర్ విడుదల చేశారని, దీనిపై నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందని, గత ప్రభుత్వ హయాంలో 6,100 కానిస్టేబుల్ పోస్టులకు రెండేళ్ల తర్వాత దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారని, వెంటనే ప్రైమరీ పరీక్ష నిర్వహించాలని వారు కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని తెలిపారు. సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్, ఎస్.కె. ఆదిల్, బద్వేల్ రూరల్ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణ పాల్గొన్నారు.

## మార్చిలో మహాసంప్రోక్షణ : టిటిడి జెఇఒ

**ప్రజాశక్తి- ఒంటిమిట్ట :** శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుంచి 9 వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మం చెప్పారు. శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జీర్ణోదరణ మరమ్మతు పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగ ళవారం అధికారులతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా జెఇఒ మాట్లాడుతూ మార్చిలో ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వహించి, భక్తు లకు మూలమూర్తి దర్శనం కల్పించనున్నట్లు తెలియజేశారు. కడప జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభ వంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం త్వరలో జిల్లా అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఒంటిమిట్ట ఆలయ పునరుద్ధరణ పనులు, ఏప్రిల్ నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జెఇఒ ఆలయంలో జరుగు తున్న మరమ్మతు పనులు, కల్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ, ఎస్ఇ(ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇఒ పి.వి.నటేష్ బాబు, విజిఒసదాలక్ష్మి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ శివప్రసాద్ మృతి తీరని లోటు : విసి

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం మైక్రోబయాలజీ శాఖ అకడమిక్ కన్సల్టెంట్ బి.వి.శివప్రసాద్ మృతి వైవీయూకు తీరని లోటని విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. డాక్టర్ బి.వి.శివప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారని తెలుసుకుని ప్రొద్దుటూరులోని అతని నివాసానికి విసి, ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ పి. పద్మ వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ముందుగా విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో అధ్యాపకులు బోధన, బోధనేతర సిబ్బంది సమావేశమై డాక్టర్ శివప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 14 ఏళ్ల పాటు విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను కొనియాడారు. విశ్వ విద్యాలయం క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం కలిగిన అధ్యాపకుడిని కోల్పోయిందని వారన్నారు. మైక్రోబయాలజీ శాఖ ఆచార్యులు విజయ రాఘవ ప్రసాద్, డాక్టర్ సుభోస్ చంద్ర, మైక్రో బయాలజీ శాఖ ఒక మంచి అధ్యా పకుడిని కోల్పోయింది అన్నారు. జర్నలిజం శాఖ అధ్యాపకుడు డాక్టర్ టి.సురేష్ బాబు, నాన్ టీచింగ్ స్టాఫ్ అయ్యవారయ్య శివ ప్రసాద్‌తో ఉన్న అనుబంధాన్ని వివరించారు. అనంతరం సంతాప సూచకంగా మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాల విద్యార్థుల హవా

**ప్రజాశక్తి- కడపఅర్బన్**

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

జెఇఇ మెయిన్స్ పర్సెంటైల్‌లో కడప నారా యణ విద్యార్థులు తమ హవా కొనసాగించారని డిజిఎం రామమో హన్‌రెడ్డి, కోర్ డీన్ చంద్ర కిషోర్‌రెడ్డి, డి.బాల వెం కటరెడ్డి తెలిపారు. విద్యార్థులు అబ్దుల్ హసీం 99.91, వెంకట రామ్ శరణ్ 99.87, జగత్ శ్మరణ్ 99.84, ధనుష్ 99.77, అదిత్య వర్ధన్ 99.62, సుధీర్ కుమార్ 99.61, ధీరజ్ కుమార్ 99.47, శ్రీలేఖ 99.29, నితిన్ రెడ్డి 98.90, ఉమర్ 98.83, హసాన్ 98.57, అజాన్ 98.33, రోహిత్ రెడ్డి 98.22 శాతం సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిఎం, డీన్ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఈ ఘన విజయం సాధించారని చెప్పారు. విద్యార్థులు మాట్లాడుతూ నారాయణ కళాశాల అకాడమిక్ ప్రోగ్రాం, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఇంతటి విజయం సాధించామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్స్ మురళీమోహన్, వెంకటస్వామి, రాఘవరెడ్డి, సుధాకర్ రెడ్డి, సౌజన్య, సుమన్ అభినందించారు.

## సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

**ప్రజాశక్తి - కడపఅర్బన్ :** అనంతపురం జిల్లా గుత్తి దగ్గర సేవాఘడ్‌లో వెలసిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఈనెల 13, 14, 15వ తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శివనాయక్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో ఉన్న బంజారాలు అధిక సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవులు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్, ఉన్నత అధికారులు, ప్రముఖ బంజారా నాయకులు హాజరవుతారని తెలిపారు. జిల్లా లోని బంజారాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 15న సాయంత్రం కడప నగరంలో ఉన్న గిరిజన భవనంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా కళాకారులచే ప్రత్యేక బంజారా నృత్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యమానికి నగరంలో ఉన్న బంజారా కుటుంబాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## విద్యుదాఘాతంతో తల్లీకొడుకు మృతి

**- మృతుల కుటుంబంలో విషాదం**

**ప్రజాశక్తి - బద్వేలు**

మృతి చెందిన సుబ్బారెడ్డి, గురమ్మ

బి. కోడూరు మండ లంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన కూరాకు జయ సుబ్బారెడ్డి (41), కూరాకు గురమ్మ (60) మంగళవారం విద్యుదాఘాతంలో మృతి చెందారు. వివరాలు.. గుంతపల్లి గ్రామ సమీపాన ఉన్న తెలుగు గంగకాలువలోని నీటిని మోటర్ సాయంతో పొలానికి మళ్లించేందుకు జయసుబ్బారెడ్డి మోటర్ స్విచ్ ఆన్ చేశాడు. మోటరు ఆడకపోవటంతో చిన్నపాటి మరమ్మతు చేస్తున్న సమయంలో కరెంట్ షాక్ కొట్టి గిలగిలా కొట్టుకుంటుండగా కాపా డుదామని అతని తల్లి గురమ్మ పట్టుకుంది. ఆమెకూ కరెంట్ షాక్ కొట్టి ంది. సంఘటనలో ఇద్దరూ చనిపోయారు. ఒకే ఇంటిలో తల్లి, కొడుకు చనిపోవడంతో గుంతపల్లి గ్రామంలో విషాదఛాయలు నెల కొన్నాయి. బి. కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. విషయం తెలుసుకున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి విచా రం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలి పారు. పొలాల్లోకి రైతులు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**రైతు కుటుంబానికి అండగా ఉంటాం : ఇన్‌ఛార్జి మంత్రి సవిత**

విద్యుదాఘాతంతో తల్లీకుమారుడి మృతిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. పొలం పనులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌తో తల్లీకుమారుడు మృతిచెందడం బాధాకరమని, మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత రైతు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సాయమందించాలని విద్యుత్ శాఖాధికారులను ఆమె ఆదేశించారు.

## ఇడిని సన్మానించిన టిడిపి నాయకులు

**ప్రజాశక్తి-కడప అర్బన్ :** ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా బాధ్యతలు స్వీకరించిన రాజ్యలక్ష్మిని టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలబుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఎస్‌సి కులస్తుల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, ఎస్‌సిసెల్ నగర అధ్యక్షులు ఇల్లూరు ఓబులేసు, నగర ప్రధాన కార్యదర్శి మద్దూరు రాయుడు, 5వ డివిజన్ నాయకులు చక్రి కొమ్మలపాటి, ఎస్సి సెల్ నాయకులు దాసరి ప్రభాకర్, ఉట్టుకూరు వీరయ్య, అనిల్, విశ్వనాథ్, రాఘవ పాల్గొన్నారు.

## ఎస్‌పిని కలిసిన సచివాలయ మహిళా పోలీసులు

**ప్రజాశక్తి-కడప అర్బన్**

ఎస్‌పికి పూలబొకే అందిస్తున్న మహిళా పోలీసులు

నూతన ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన ఇ.జి. అశోక్ కుమార్‌ను జిల్లా మహిళా పోలీసుల అసోషి యేషన్ ఆధ్వ ర్యంలో మంగళ వారం ఎస్‌పిని కలిశారు. మహిళా పోలీసుల సంక్షే మా నికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.వసంత లక్ష్మి, జిల్లా అధ్యక్షులు సరిత కుమారి, విద్యాధరి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## 'వివాద్‌సే విశ్వాస్'ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - కడప**

వివాద్ సే విశ్వాస్ పథకాన్ని వినియోగించుకున్న వారికి ఎలాంటి వడ్డీలు, పెనాల్టీలు, ప్రాసిక్యూషన్ లాంటి శిక్షలు ఉండవని ఆదాయపు పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ వి. శ్రీధర్ అన్నారు. మం గళవారం ఐఎంఎ హాలులో కడప ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ పన్ను రిటర్న్లు దాఖలు చేయడం, సకాలంలో పన్నులు చెల్లించడం, ముందస్తు టాక్స్ ప్రాముఖ్యత, మోసపూరిత రిఫండ్ క్లెయిములు, చట్టబద్ధమైన నోటీసులకు జవాబు ఇవ్వకుంటే జరిగే పరిణామాల గురించి వివరించారు. అర్హులైన వారు కేవలం పన్ను మాత్రం చెల్లించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహాయ ఆదాయపు పన్ను కమిషనర్ కె.శరత్ బాబు, కడప ఆదాయపు పన్ను అధికారి కె. సత్యనారాయణ, చార్టెడ్ అకౌంట్ ప్రెసిడెంట్ సృజన్ కుమార్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసి డెంట్ రామమూర్తి, ఐటిపి ప్రెసిడెంట్ జీ.వి.శివరావు, జిఎస్టి అసోసి యేషన్ ప్రెసిడెంట్ షరీఫ్ ఖాన్, కడప ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్ నాగేం ద్ర కుమార్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఆదాయ పన్నుశాఖ అడిషనల్ కమిషనర్

**ఎల్ఐసి 3, 4 తరగతుల్లో**

## నూతన నియామకాలు చేపట్టాలి

**ప్రజాశక్తి- కడప అర్బన్ :** ఎల్ఐసిలో కేవలం ఈ ఆర్థిక సంవత్సరం 9 నెలలలోనే 3,130 మంది క్లాస్ 3, 4 తరగతుల్లో సిబ్బంది తగ్గిందని, పాలసీదారులకు మెరుగైన సేవలం దించేందుకు నూతన నియామకాలు తక్షణ అవసరమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లా డుతూ సంస్థలో నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదని, తక్షణం ఈ కేడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలన్నారు. ఎల్ఐసి లో 86శాతం మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, బ్యాంకులలో, సాధారణ బీమా రంగంలో, ఇతర రంగాలలో ఇచ్చి నట్టుగా తమ సంఘానికి కూడా గుర్తింపు పునరుద్ధరించాలని అన్నారు. లేనిపక్షంలో ఈనెల 20న గంటపాటు దేశవ్యాప్తంగా ఎల్ఐసి సిబ్బంది సమ్మె నిర్వహిస్తారని అన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్‌ను కలిసి మెమొరాండం సమర్పించారు. నూతన నియా మకాలు, యూనియన్ గుర్తింపు అంశాలపై తమ ఆకాంక్షలను ఎల్ఐసి సిఇఒకు తెలి యజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, సుధీకర్, వసుప్రద, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, పర్వీన్, రత్న కిషోర్, పద్మజ, లీలాలక్ష్మి, శ్రీనివాస కుమార్, రఘు, చిన్నయ్య, సాదక్, గౌస్ పాల్గొన్నారు.

## బిసిల డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

**ప్రజాశక్తి-కడపఅర్బన్ :** కూటమి ప్రభుత్వం బిసిల డిక్లరేషన్ హామీలు త్వరితగతిన అమలు చేయాలని ఎపి నూర్‌బాష్ ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా, ఉపాధ్యక్షుడు బాదుల్లా కోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మైనార్టీ ముస్లిములకు చెప్పిన పథకాలన్నీ వెంటనే అమలు చేయాలని కోరారు. జన గణనన చేపట్టి మైనార్టీ హోదా హామీని నిలబెట్టుకోవాలని కోరారు. దూదేకుల కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించాలని చెప్పారు. సుప్రీంకోర్టులో ఉన్న ఒబిసి 4.5శాతం రిజర్వేషన్ ప్రక్రియను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి స్వయం ఉపాధికి రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు బాబయ్య, రాజ కుళాయప్ప, సిద్దయ్య, బాషా పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రిన్సిపల్ అభినందన

**ప్రజాశక్తి - కడప**

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో పాల్గొని వచ్చిన విద్యా ర్థులను కడప పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ మంగళవారం అభినందించి సర్టి ఫికెట్ బహుకరించారు. ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) కడప ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్. అశోక్ నాలుగవ సంవత్సరం మ్యాథమెటిక్స్ హానర్స్ విద్యార్థి, పి. నీలా మహేశ్వరి ద్వితీయ సంవత్సరం కామర్స్ విద్యార్థిని వైఎన్ కళాశాల నర్సాపూర్, వెస్ట్ గోదావరిలో ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో పాల్గొని విజయవంతంగా ముగించుకొని కడపకు వచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. శివరామకృష్ణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రమేష్ యాదవ్, అశోక్, నీలా మహేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

**ప్రజాశక్తి - కడప :** వైసిపి బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దామని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన కడప నగర జోనల్ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే విధంగా కృషి చేయాలని వారు తెలిపారు.

## మాతా, శిశు మరణాలను అరికట్టాలి

**ప్రజాశక్తి - గోపవరం :**

మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ జ్యోత్స్న

మాతా, శిశు మరణాలను అరికట్టాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. జ్యోత్స్న పేర్కొన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతృత్వ అభయాన్ సురక్షిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గర్భిణులకు సరైన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు అందించి, కష్టతరమైనటువంటి గర్భిణులను గుర్తిం చాలన్నారు. 102,108 వాహనాల ద్వారా సరైన సమయంలో వారిని ఆస్పత్రికి తీసుకొచ్చి చికిత్స అందించాలని పేర్కొన్నారు. పోషకారాహారం, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు, వ్యాధి నిరోధక టీకాలు వంటి వాటిపై ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గర్భిణులకు పండ్లు, పోషకాహారం అందజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రవతి, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ కె. వెంకటమ్మ, కమ్యూనిటీ విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో కూరగాయల ప్రదర్శన

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

**ప్రజాశక్తి - చాపాడు**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసర ప్రాంతాల మోడల్స్‌లలో పండిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సదరు మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణారెడ్డి సహకారంతో కూరగాయలు, గడ్డజాతి, పండ్లు. ఆకుకూరల అమ్మకపు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర వైద్యులు రాజేష్, శ్రీవాణి, కావ్యమాధురి మాట్లాడుతూ ఆరోగ్యం, తీసుకునే ఆహారం గురించి వివరించారు. అనారోగ్యానికి కారణం తినే విషపు ఆహారమేనని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెంటార్ రామాంజనేయులు, మహేష్, ఐసిఆర్‌పిలు, వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో 3వ స్థానం

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

మెమొంటో అందుకుంటున్న విద్యార్థి ఎ.జితేంద్ర

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో జూనియర్ లెవెల్-3 విభాగంలో తమ పాఠశాల 3వ స్థానం సాధించినట్లు శ్రీవివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ ఖాదర వల్లి, డైరెక్టర్ జాఫర్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో ఈనెల 9న విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీ పరీక్షలో తమ పాఠశాల 4వ తరగతి విద్యార్థి ఎ.జితేంద్ర రాయల్ జూనియర్ లెవెల్-3 విభాగంలో 3వ స్థానంలో మెమెంటో, సర్టిఫికెట్ సాధించారన్నారు. తమ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్నారన్నారు. విద్యార్థి ఎ.జితేంద్రను ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.షహనాజ్ బేగం, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

## 'ఉపాధి'లో కూలీల సంఖ్యను పెంచాలి

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

మండలంలో ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపిడిఒ కృష్ణమూర్తి సూచించారు. మండలంలోని కోరగుంటపల్లిలో మంగళవారం జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కూలీలు చాలా తక్కువగా వస్తున్నారన్నారు. జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ 100 రోజులు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలు నిర్ణీత కొలతల మేరకు పనులు చేస్తే ప్రభుత్వ నిబంధన ప్రకారం కూలి వస్తుందన్నారు. కొత్త జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకుని పనులకు రావచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధి ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

రైతుబజార్‌ను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

## రైతుబజార్‌ను త్వరగా ప్రారంభించాలి

**ప్రజాశక్తి - వేంపల్లె**

ప్రభుత్వ నిధులతో నిర్మించిన రైతుబజార్, టిడిపి కల్యాణ మండపాన్ని త్వరగా ప్రారం భించాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి కోరారు. వేంపల్లెలోని రైతుబజార్, టిటిడి కల్యాణమండపాన్ని మంగళవారం ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రైతులకు, కొనుగోలుదారులకు ఉభయ తారకంగా ఉంటుందన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.1కోటి20 లక్షలతో రైతు బజార్‌ను సర్వాంగ సుందరంగా నిర్మించిందన్నారు. పూర్తయి ఏడాదిన్నర అవుతున్నా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. పేదలకు, మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండేలా టిటిడి 15ఏళ్ల కిందట వేంపల్లెలో కల్యాణమండపాన్ని నిర్మించారని, నిర్వహణ సరిగాలేక నాలుగేళ్ల క్రితం మూతపడిందన్నారు. అదే స్థలంలో రూ.1కోటి30 లక్షలతో కొత్త కల్యాణమండపాన్ని నిర్మించి అయిదు నెలలైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, నాగరాజు, వెంకటేష్, మాష్, బద్రీనాథ్, రమణ, వినయ్, పవన్, రైతు బజార్ సిబ్బంది రుచితా రెడ్డి, సుకూర్, దీవెనమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

**ప్రజాశక్తి - కొండాపురం**

గర్భిణులు పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని వైద్యులు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏడాది కాలంగా ప్రతినెల రెడ్డి వెల్ఫేర్ సొసైటీ వారు గర్భిణులకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిమ్మాపురం గ్రామానికి చెందిన రెడ్డి వెల్ఫేర్ జాతీయ అధ్యక్షుడు ఒంటెద్దు రామలింగారెడ్డి సతీమణి స్వప్న జ్ఞాపకార్థం గర్భి ణులు, ఆశ వర్కర్లు, సాధారణ రోగులు, ఆసుపత్రి సిబ్బందికి పౌష్టికాహారం ఏర్పాటుకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి వెల్ఫేర్ సొసైటీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలమూరు జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ సుజాత, డాక్టర్ సాంబశివారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దాతలు

# బాధిత రైతులకు న్యాయం చేస్తాం : జెసి

నష్ట పరిహారంపై జెసితో మాట్లాడుతున్న రైతులు

**ప్రజాశక్తి - వేంపల్లె**

చాగలమర్రి-రాయచోటి జాతీయ రహదారికి చెందిన నాలుగు లైన్ల రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం పంపిణీలో న్యాయం చేస్తామని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలోని వైఎస్ఆర్ సభా భవనంలో మంగళవారం రోడ్డు నిర్మాణంలో భూములు, స్థలాలు, పక్కా ఇళ్లు కోల్పోయే బాధితులతో ఆమె సమావేశమయ్యారు. బాధితుల అభిప్రాయాలను జెసి అడిగి తెలుసుకున్నారు. నాలుగు లైన్ల రహదారిలో పంటలు పండే భూములు కోల్పుతున్నామని, ఎకరాకు రూ.3కోట్లు ఇవ్వాలని రైతులు కోరారు. వేంపల్లెలో భూముల విలువ పెరిగిందని, అందుకు తగ్గట్లు నష్టపరిహారం ఇవ్వా లని కోరారు. తక్కువ ధర ఇస్తే రైతులు చాలా నష్టపోతారని జెసి దృష్టికి తెచ్చారు. అధికారులు ఆలోచించాలని పలువురు రైతులు విన్న వించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జాతీయ రోడ్డులో భూములు, స్థలాలు, ఇళ్లు కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు జెసి తెలిపారు. మీరు అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. చాగలమర్రి-రాయచోటి జాతీయ 440 రహదారిలో వేంపల్లె మండలం వ్యాప్తంగా 127 మందికి చెందిన 42 ఎకరాల వ్యవసాయ భూమి రోడ్డుకు సేకరించినట్లు జెసి తెలిపారు. ఎకరాకు రూ.32 లక్షలు ఇస్తామని ఆమె తెలిపారు. రోడ్డుకు సేకరించిన భూములకు కేటగిరీలుగా విభజించి పరిహారం ఇస్తామన్నారు. స్థలాలు, భూములు, ఇళ్లకు ధరలను నిర్ణయించి త్వరితగతిన అవార్డు ప్రకటిస్తామన్నారు. రోడ్డు నిర్మాణం కోసం సేకరించిన ప్రాంతంలో ఎక్కువగా పక్కా ఇళ్లు లేవని చెప్పారు. ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, వాటిపై దృష్టి పెట్టాలని జెసిని విలేకరులు కోరగా.. ఆ భూములపై దృష్టి పెట్టాలని ఆర్‌డిఒలకు ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు ఆమె చెప్పారు. సమావేశంలో పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్య, తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి, ఆర్ఐ లోకేష్, విఆర్ఒలు, రైతులు పాల్గొన్నారు.

**ప్రతి విషయం ప్రభుత్వం దృష్టికి..**

**ప్రొద్దుటూరు( పుట్టపర్తి సర్కిల్) :** రైతులు కోరే ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని జెసి అదితి సింగ్ తెలిపారు. స్థానిక కొత్తపల్లి పంచాయతీలో మంగళవారం చాగలమర్రి-రాయచోటి ఎన్‌హెచ్ రహదారిలో భూముల కోల్పోయే వారితో సమావేశం నిర్వహించారు. ఈ ప్రాంతంలో రూ.5కోట్ల నుంచి రూ.10కోట్ల వరకు ప్రయివేట్ మార్కెట్లో ఎకరా భూమి విలువు ఉందన్నారు. ఆ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రైతులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. సాయికృప వెంచర్‌లో 2.5 ఎకరా వెళుతుందని బాధితులకు సరైన న్యాయం చేయాలని సర్పంచ్ కోరారు. గండికోట ముంపు గ్రామాలు పెట్టిన పరిహారాన్ని తమకు కూడా అందించాలని మహబూబ్ ఖాదర్ బాదు బాధితుడు తనగోడును వెలు బుచ్చారు. కార్యక్రమంలో నేషనల్ హైవే డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ వెంకట పతి, ఆర్‌డిఒ సాయిశ్రీ, తహశీల్దార్ గంగయ్య, కొత్తపల్లి సర్పంచ్ కోనిరెడ్డి శివచంద్రారెడ్డి, అధికారులు, భూములు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం

**- ఎపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగళ శశిభూషణ్‌రెడ్డి**

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

దళారీ వ్యవస్థ నిర్మూలనే ధ్యేయమని ఎపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో మంగళవారం ఎపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం కందులకు క్వింటాకు రూ.7,550 మద్దతు ధర నిర్ణయించిందన్నారు. దళారులు లేకుండా రైతుల వద్ద నుండే కొనుగోలు చేస్తామని, ముందుగా చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు ఉన్న కందులనే కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు చేసిన రైతుల ఖాతాలో 10 రోజుల్లో నగదు జమ చేస్తారని తెలిపారు. రైతులు వారి దగ్గరలోని రైతు సేవా కేంద్రాల్లో పంటకు ఇకెవైసి చేయించుకుని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. అనంతరం శశి భూషణ్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి నేరుగా పంట కొనుగోలు చేసేందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నామన్నారు. ప్రొద్దుటూరు, రాజుపాలెం, చాపాడు, దువ్వూరు ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పరిమళ జ్యోతి, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఖాదర్‌వలి, రాజుపాలెం ఎఒ శివరామకృష్ణారెడ్డి, కెటిపి ఎఫ్‌టిఒ ఛైర్మన్ సహదేవరెడ్డి, సివిజయలక్ష్మి, కృష్ణ ప్రదీప్ రెడ్డి, నాయకులు శివ నాగిరెడ్డి, కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి

# విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి

రైతుల వివరాలు రిజిస్టర్ చేస్తున్న ఎఒ వెంకటకృష్ణారెడ్డి

**ప్రజాశక్తి - ముద్దనూరు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ శాఖ ద్వారా ప్రవేశపెట్టే పథకాలు పొందేందుకు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రైతులు రిజిస్ట్రేషన్ తప్పక చేసుకోవాలని ఎఒ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఉప్పలూరు రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని పారదర్శకంగా రైతులు లబ్ధి పొందుటకు విశిష్ట సంఖ్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రబీలో సాగు చేసిన పంటలను ఈనెల 25లోపు పంట నమోదు చేసుకునేందుకు చివరి అవకాశం అన్నారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

**వేముల :** నల్లచెరువుపల్లె రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఎఒ వి.చెన్నారెడ్డిరైతు రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రైతులు తమ విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం త్వరితగతిన నమోదు చేసుకోవాలాన్నరు. రైతులు వారి ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిత ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరాలు (పట్టాదారు పాస్ పుస్తకం), ఇ-మెయిల్ ఐడి ఉన్న రైతులు స్థానిక రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలవాలన్నారు.

**పులివెందుల రూరల్ :** మండలంలోని ఉలిమెల్ల, బొగ్గుడపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎఒ జి.నాగలక్ష్మి నిర్వహించారు. రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన (14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు) తప్పక చేయించుకోవాలని ఎఒ రైతులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరుకున్న పశు వైద్య విద్యార్థుల సమ్మె

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో పశువైద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారానికి 9వ రోజుకు చేరుకుంది. 12 ఏళ్లుగా ఇస్తున్న ఉపకారవేతన సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు చేస్తున్న సమ్మె విధితమే. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఎంబి బిఎస్ విద్యార్థుల్లాగా అయిదేళ్లు చదువుతామని, ఒక సంవత్సరం ఇంట ర్న్‌షిప్‌కు వెళతామన్నారు. అధ్యయనం ఒక్కటే అయినప్పుడు ఉపకార వేతనం విషయంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు. దీక్షా శిబిరాన్ని వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యురాలు డాక్టర్ గీత సందర్శించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని స్టయిఫండ్ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. ఐవిఎ సభ్యులు డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు న్యాయ సమ్మతమైనవే అన్నారు. పశు వైద్య విద్య చాలా ఉన్నతమైందన్నారు. విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు.

సమ్మె చేస్తున్న పశువైద్య కళాశాల విద్యార్థులు

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

**పజాశక్తి - ప్రొద్దుటూరు**

ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికసంఘ (సిఐటియు అనుబంధం) నాయకులు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కార్మికుల సమస్యలపై మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన బుధ, గురు వారాల్లో కూడా జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు 36జిఒను అమలు చేసి జీతం వర్తింపజేయాలని కోరారు. సర్టిఫికేట్ లేని వారికి ప్రభుత్వమే శిక్షణ ఇచ్చి నైపుణ్యం ఉన్నవారికి సర్టిఫికేట్ ఆధారంగా వేతనాలు ఇవ్వాలన్నారు. రూ.2వేలు పిఎఫ్, ఇఎస్ఐ పోగా రూ.13వేలు వస్తోందన్నారు. తక్షణమే స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌గా రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వస్తే ఆప్కాస్‌ను రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగిస్తామని చెప్పి క్యాబినెట్‌లో తీర్మానం చేశారన్నారు. దీన్ని మున్సిపల్ కార్మికులుగా ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులుగా తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. రద్దు చేస్తే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ సంఘ పట్టణ కార్యదర్శి సాల్మన్, పట్టణ అధ్యక్షులు చంటి, ఉపాధ్యక్షురాలు గుర్రమ్మ, కోశాధికారి రాఘవేంద్ర, నాగేంద్ర, ఇంజినీరింగ్ విభాగ కార్మికులు బిటెక్ శివ, వెంకటేశులు, గుర్రప్ప, గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం తేవాలి : జెసి

**ప్రజాశక్తి - వేంపల్లె**

వెట్టిచాకిరీని నిర్మూలిద్దాం, అక్రమ రవాణాను అరికట్టదాం అనే నినాదాలు కలిగిన గోడ పత్రికలను జెసి అదితి సింగ్ ఆవిష్కరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రోప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చిత్తూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలని జెసి రోప్స్ స్వచ్ఛంద సంస్థను కోరారు. మండలంలో కుమ్మరాంపల్లె యానాది కాలనీ, నేలవరం తండాలో కళా మైత్రి కళా బృందం పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నారని జెసి దృష్టికి తెచ్చారు. ఆర్‌డిఒ చిన్నయ్య, తహశీల్దార్ వై.హరినాథ్ రెడ్డి, ఆర్ఐ లోకేష్, సిఐ సురేష్ రెడ్డి, ఎస్ఐ రంగారావు, పోలీసు సిబ్బంది, కళాబృందం టీం లీడర్ ఆర్. వేమనారాయణ, నర్సింహులు, అనురాధ, లక్ష్మి, జగదీష్, బొజ్జప్ప పాల్గొన్నారు.

## 17న బహిరంగ వేలం

**చక్రాయపేట :** గండి క్షేత్రంలో భక్తులు తమ మొక్కుల ద్వారా తలనీలాలు సమర్పించుకుంటారు. వాటిని ప్రోగు చేసుకొనుటకు ఈనెల 17న బహిరంగ వేలం వేస్తున్నట్లు దేవస్థాన సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు సమర్పించే టెంకాయ చిప్పలను కూడా అదే రోజు వేలం వేస్తు న్నట్లు పేర్కొన్నారు. ఇందులో హిందూ మతస్తులు మాత్రమే పాల్గొనాలన్నారు. తలనీలాలు ప్రోగు చేసుకొనుటకు వేలం పాటలో పాల్గొనేవారు రూ.25లక్షలు డిపాజిట్ చెల్లించాల్సి ఉందన్నారు. కొబ్బరి చిప్పలు వేలంపాటలో పాల్గొనే వారు రూ.3లక్షల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాట దక్కిం చుకున్న వారు 50శాతం అదే రోజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పైన తెలిపిన హక్కులను నిలుపుదల చేయుటకు, వాయిదా వేయుటకు దేవస్థాన కార్యనిర్వాహణ అధికారికి పూర్తిగా అధికారం ఉంటుందన్నారు.

రోడ్డును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిత్యం ప్రమాదాలు : సిపిఎం

**ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం**

పోరుమామిళ్ల-మైదుకూరు ప్రధాన రహదారి మరమ్మతుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఎద్దడుగు కనుమ వద్ద బ్రిడ్జి కోసం తీసిన గుంతలో ఒక వ్యక్తి ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు తీసి అక్కడ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. మైదుకూరు నుండి పోరుమామిళ్లకు ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవింద్, అరవింద్, దేవ, ప్రదీప్, రవి, వీర పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల విజయకేతనం

**- సత్తా చాటిన వేదవ్యాస విద్యార్థులు**

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)**

యోగి వేమన యూనివర్సిటి డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కన బరిచారు. ఆ మేరకు మంగళవారం కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శనరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

**ఆర్‌టిడి డిగ్రీ కళాశాల విజయభేరి..**

స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ విద్యార్థులు యోగి వేమన యూనివర్సిటీ గత సంవత్సరం డిసెంబర్ లో నిర్వహించిన ఒకటి, మూడు, ఐదవ హానర్స్ డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక జిపిఎ పాయింట్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ తరునేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్వీ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

**లేపాక్షి విద్యార్థుల జయకేతనం..**

యోగి వేమన యూనివర్సిటీ విడుదల చేసిన ఒకటి, మూడు, అయిదవ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ శాతంతో మంచి ప్రతిభను కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరరాఘవరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

**ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు**

**చాపాడు :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వైవీయూ యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## వైసిపి నుంచి పలువురు టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

కౌన్సిలర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మధు

చంద్రబాబు పరిపాలన, రాష్ట్రాభివృద్ధి, బిసిలకు ప్రాధాన్యతకు ఆకర్షితులై టిడిపిలోకి వైసిపి నుంచి చెన్నారెడ్డి కాలనీ 30వ వార్డు కౌన్సిలర్ కొట్లూరు షాహీదా, మరో 20 మంది మంగళవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి నివాసం వద్ద ఆయన సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాహీదా మాట్లాడుతూ బిసిలకు చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మధు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మున్సిపాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి, టిడిపి మాజీ కౌన్సిలర్ పద్మావతి, అంజి, బాషా, చాంద్ బాషా, బాబావలి, కమాల్‌బాషా, షాజహాన్, శీను, రాజవల్లి, రోషన్ వలి, ముబారక్ ఉన్నారు



టిడిపిలో చేరిన వారితో రఘునాథ్‌రెడ్డి, నాయకులు

**వేంపల్లె :** వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీకి చెందిన 10 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో చేరాయి. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహ ఆవరణలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బాబు, రమేష్, సురేష్, గంగరాజు, విజయ్, రాజు, రమేష్, బాబు, ఆశోక్, సురేంద్ర చేరారు. వీరికి టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపిలో చేరేందుకు వైసిపి కార్యకర్తలు, నాయకులు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మహమ్మద్, వేమ కుమార్, శివ, యుగంధర్, గంగాధర్ రెడ్డి, గోగుల మల్లికార్జున, వెంకటేష్, వీరబద్ర, యాసిన్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన భూపేష్‌రెడ్డి

**కొండాపురం :** మండలంలోని ఓబన్నపేట పంచాయతీలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి మంగళవారం ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. టిడిపి ప్రభుత్వంలోనే ఈ ఉచిత వాటర్ ప్లాంట్ రూ.4.90లక్షలతో మంజూరైందని భూపేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గం డ్లూరు నాగేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లావనూరు నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ విశ్వ నాథరెడ్డి, రెందెద్దుల రామాంజులరెడ్డి, గోరిశెట్టి బాబు, అరుణ్ కుమార్‌రెడ్డి, బుజ్జి, రామలింగేశ్వరరెడ్డి, తిమ్మాపురం బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న భూపేష్‌రెడ్డి